జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం | 15 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 10

## ఐటీ కారిడార్లో రోడ్ల విస్తరణకు కసరత్తు

- - అధికారుల సంయుక్త పరిశీలన
- - సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) ఐటీ కారిడార్ లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు విస్తరణ పనులపై దృష్టి సారించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీలక మార్గాల్లో నెలకొన్న బాటిల్ నెక్ లను తొలగించి, రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు

మిగతా 2 లో...






## ఆకాశనంటుతున్న... పండ్లు, పూల ధరలు

10 లో..

- కిలో పుచ్చకాయ రూ.30–40, ద్రాక్ష రూ.125, వేయి రూపాయలు పెట్టినా సంచి నిండని పరిస్థితి

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నగరంలో పండ్లతో పాటు పూలమాలల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. శివరాత్రి రోజున ఉపవాస దీక్షలు పాటించే భక్తులు సాయంత్రం వేళ పండ్లతోనే దీక్ష విరమించడం ఆనవాయితీ. దీంతో మార్కెట్లకు భక్తులు పోటెత్తడంతో వ్యాపారులు ధరలను అమాంతం పెంచేశారు. దిగుబడి తగ్గడం, పుచ్చకాయలు పూర్తిగా పండకపోవడం వంటి కారణాలతో కూడా రేట్లు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. పండుగ పూట ఎప్పుడో గాని పండ్లు కొనని నిరుపేదలు సైతం కొనుగోలు చేయాల్సి రావడంతో, ధరలు చూసి నగరవాసులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. సుమారు వేయి రూపాయలు పెట్టినా సంచి నిండని పరిస్థితి నెలకొంది.

● బోయిన్ పల్లి, ప్రజాజ్యోతి





## అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి దారుణ హత్య

- అక్కను కాదని మరో మహిళను పెళ్లి చేసుకున్నందుకు బావపై పగబట్టిన బామ్మర్దులు
- సులేమాన్ నగర్ లోని తన ఆఫీసులో ఉన్న సమయంలో కత్తులతో దాడి చేసి హత్య చేసిన బామ్మర్ది
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అత్తాపూర్ పోలీసులు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ) తన అక్కను వదిలేసి మరో యువతిని రెండో వివాహం చేసుకున్న బావను బామ్మర్ది కత్తులతో దాడి చేసి హత్య చేసిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ లో చోటు చేసుకుంది. రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాసరావు, అత్తాపూర్ సీఐ నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్లో నివాసం ఉండే మహమ్మద్ ఖదీర్ జూనియర్ అడ్వకేట్, రియల్ ఎస్టేట్ వ్యాపారిగా పనిచేస్తున్నాడు. 8 సంవత్సరాల క్రితం తాబస్సుమ్ ఫాతిమాతో ఖదీర్కు వివాహం జరిగిందని అన్నారు. ఈ మధ్య ఫాతిమాతో విభేదాలు రావడంతో ఖదీర్ మరో మహిళ సిద్రాన్ను

మిగతా 2 లో...

## మొయినాబాద్ లో చైర్మన్ కుర్చీ కోసం రాజకీయ కిడ్నాప్?

- -హంగ్ ఫలితాల తర్వాత అడ్డదారి రాజకీయాలు ఆరోపణ
- -బీఆర్ ఎస్ నాయకుడు అల్లం శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



మొయినాబాద్ , ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి): మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడిన నేపథ్యంలో చైర్మన్ పదవి కోసం రాజకీయ పావులు కదులుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ లేకపోవడంతో అడ్డదారులు తొక్కుతోందని బీఆర్ ఎస్ నాయకుడు అల్లం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. చైర్మన్ కుర్చీ కోసం బీఆర్ ఎస్ నుండి గెలిచిన కౌన్సిలర్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ నాయకులు

మిగతా 2 లో...

## విధుల్లో ఉన్న మదర్ డైరీ ఉద్యోగి మృతి

- మృతదేహంతో మదర్ డైరీ గేటు ముందు బంధువుల ఆందోళన
- జీతాలు ఇవ్వకపోవడంతో మానసిక వేదనతో మృతి చెందాడంటూ బంధువుల ఆరోపణ
- చైర్మన్ వచ్చి హామీ ఇచ్చేంతవరకు కదిలేది లేదంటూ భీష్మించుకు కూర్చున్న బంధువులు
- స్పష్టమైన హామీ ఇవ్వని మదర్ డైరీ చైర్మన్
- మదర్ డైరీ సంస్థపై కమ్ముకుంటున్న నీలి నీడలు



అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి) నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ మదర్ డైరీ సంస్థపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయా అనే ప్రశ్నకు అవుననే సమాధానం అటు సంస్థ ఉద్యోగుల్లోనూ ఇటు పాల ఉత్పత్తి సహకార సంఘం చైర్మన్ ల నుండి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఈ నెల 12న గురువారం

మిగతా 2 లో...

## మొయినాబాద్ లో చైర్మన్ కుర్చీ కోసం రాజకీయ కిడ్నాప్?

(మొదటి పేజీ తరువాయి...)

తమ వైపు తిప్పుకునేందుకు 'కిడ్నాప్ రాజకీయాలు' ప్రారంభించారని మండి పడ్డారు. "ఇది రాజకీయ ఆకర్షణ కాదు... ఇది ప్రజాస్వామ్యాన్ని బందీ చేయడం" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

**ప్రజల తీర్పుని దొంగిలించే కుట్ర!**

"ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ ను తిరస్కరించి బీఆర్ ఎస్ ను గెలిపించారు. అయినా చైర్మన్ సీటు కోసం సిగ్గులేకుండా మా కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. ఇది ఓటర్ల గౌరవాన్ని అవమానించడం" అని అల్లం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ లో తీవ్ర అన్యాయం జరుగుతుండటంతోనే తాను బీఆర్ ఎస్ లో చేరానని గుర్తుచేస్తూ, ఇప్పుడు అదే అన్యాయ రాజకీయాలు మొయినాబాద్ లో బయటపడుతున్నాయని విమర్శించారు.

**ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎక్కడ?**

ముఖ్యంగా ఇటీవల స్పీకర్ బీఆర్ ఎస్ పార్టీలోనే ఉన్నారని స్పష్టం చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య పాత్రపై కూడా ఆయన ప్రశ్నలు సంధించారు. "బీఆర్ ఎస్ అభ్యర్థులను ఇలా కిడ్నప్ చేస్తుంటే కాలే యాదయ్య ఎక్కడ ఉన్నారు? పార్టీ తరఫున స్పందన ఎందుకు లేదు?" అని ప్రశ్నించారు. మొయినాబాద్ రాజకీయాల్లో ఈ ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. చైర్మన్ ఎన్నికల ముందు చోటుచేసుకున్న ఈ పరిణామం స్థానిక రాజకీయాలను అగ్గిపెట్టెలా మారుస్తోంది.

## అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి...)




రెండో వివాహం చేసుకున్నాడు. తన అక్కను కాదని మరో వివాహం చేసుకున్న బావపై ఫాతిమా తమ్ముడు పగ పెంచుకున్నాడు. శనివారం మధ్యాహ్నం సులేమాన్నగర్లోని తన ఆఫీసులో ఖదీర్ ఒంటరిగా ఉండగా, ఫాతిమా తమ్ముడు అనిఫ్ బావతో మాట్లాడేందుకు నలుగురు వ్యక్తులతో కలిసి వచ్చాడు. ఇద్దరూ మాట్లాడుకుంటుండగానే అనీఫ్ అతని స్నేహితులు కట్టేలు, చాకులతో ఖదీర్పై దాడి చేశారు. కత్తితో ఖదీర్ కడుపులో పలు మార్లు పొడవడంతో అక్కడికక్కడే మహమ్మద్ ఖదీర్ (36) మృతి చెందాడన్నారు. హత్య చేసి నిందితులు ఘటనా స్థలం నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న అత్తాపూర్ పోలీసులు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. ఘటన స్థలాన్ని రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ పరిశీలించారు. కుటుంబ కలహాల కారణంగానే హత్య జరిగి ఉంటుందని పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు ఎస్సై పార్వతి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సిరిపురంలో శ్రీశ్రీశ్రీ మంగళ శక్తి పీఠము వెంకటగిరి ఆశ్రమంలో మహా శివరాత్రి మహోత్సవం



**మర్పల్లి : ఫిబ్రవరి :14 ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో నీ శ్రీశ్రీశ్రీ మంగళ శక్తి పీఠము వెంకటగిరి ఆశ్రమంలో మహా శివరాత్రి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు స్వామీజీ అష్ట తీర్థ స్వామి తెలిపారు. శనివారం ఉదయం 6-30 ని.లకు స్వామి వారికీ రుద్రాభిషేకము, 9-30 ని.లకు సుదర్శన హోమం, 1-00 గం.లకు పూర్ణాహుతి, అనంతరం అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.. ఆదివారం ఉ॥ 5-30 ని.లకు రుద్రాభిషేకము, 8-30 ని.లకు రుద్రాభిషేకం మరియు రుద్రహోమం, 11-00 గం.లకు రుద్రాభిషేకం, రుద్రహోమ పూర్ణాహుతి, సా॥ 5-00 గం.లకు రుద్రాభిషేకం, ఉపవాస దీక్ష భక్తులకు పండ్ల ప్రసాద వితరణ, రాత్రి 12-00 గం.లకు లింగోద్భవ రుద్రాభిషేకం, సోమవారం ఉదయం రుద్రాభిషేకం 7-30 ని.లకు ఉపవాస భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్వామీజీ అష్ట తీర్థ స్వామి తెలిపారు.

# విధుల్లో ఉన్న మదర్ డైరీ ఉద్యోగి మృతి





(మొదటి పేజీ తరువాయి...)

తమకు 25 కోట్ల రూపాయల 10 బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని చెల్లించాలంటూ లేదా పాలక వర్గం రాజీనామా చేయాలంటూ పాల ఉత్పత్తిదారుల చైర్మన్లు మదర్ డైరీ ముందు ఆందోళన చేపట్టడం పాఠకులకు విధితమే.ఈ ఘటన మరువక ముందే అబ్దుల్లాపూర్మెట్ మండలం పసుమాముల గ్రామానికి చెందిన తులసి గారి బాల నరసింహ హయత్ నగర్ లోని విజయనగర్ కాలనీలో నివసిస్తూ మదర్ డైరీలో గత 30 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తూ( పర్మినెంట్ ) ప్రస్తుతం ప్రీ ప్యాక్ సెక్షన్ ఇన్చార్జిగా పనిచేస్తున్నారని బంధువులు తెలిపారు. బంధువులు తోటి ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలి కింద పడిపోయాడు.ఇది గమనించిన తోటి ఉద్యోగులు అతడిని వనస్థలిపురంలోని ఏవీ హాస్పటల్ కు తరలించగా బిపి పెరిగిపోవడం వలన మెదడులోని నరాలు చిట్లిపోయాయని రక్తస్రావం జరుగుతుందని వైద్యులు తెలపడంతో మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అనంతరం సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కి తీసుకు వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకి అప్పగించడంతో వారు మదర్ డైరీ గేటు ముందు మృతదేహంతో ఆందోళన చేపట్టారు. గత మూడు నెలలుగా మదర్ డైరీ యాజమాన్యం జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులు తాళలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురై బీపీ పెరిగి మెదడులోని నరాలు చిట్లి మృతి చెందడం జరిగిందని, సదరు యాజమాన్యం దీనికి పూర్తి బాధ్యత వహించి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించడంతో పాటు కుటుంబ సభ్యు ల్లో ఒకరికి ఉద్యోగం కేటాయించాలని మృతదేహం తో వారు గేటు ముందు వారు ఆందో ళన చేప ట్టారు. విధి నిర్వహణలో మృతి చెందిన బాల నరసింహ మృతదేహాన్ని చూసి చలించిపోయిన తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అబ్దుల్లాపూర్ మెట్టు రైతు సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్, హయత్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్ అక్కడకు చేరుకొని మదర్ డైరీ ఎండి లింగారెడ్డి తో చర్చలు జరిపారు. లింగారెడ్డి చైర్మన్ మధుసూదన్ రెడ్డితో మాట్లాడించగా సంస్థలో ఉద్యోగం ఇచ్చేందుకు తాము సుముఖంగా ఉన్నామని, నష్టపరిహా రం విషయంలో సొంత నిర్ణయం తీసుకోలేనని, త్వరలో జరగబోయే జనరల్ బాడీ సమావేశంలో అందరితో చర్చిం చి నిర్ణయం తీసుకుంటామన్నారు. అనంతరం ఎండి లింగారెడ్డి మాట్ లాడుతూ ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమని, బాధితుని కుటుం బ సభ్యులకు సంస్థ అండగా ఉంటుందని, గత రెండు మూడు నెలలు గా జీతాలు చెల్లించలేని మాట వాస్తవమేనని, ఉద్యోగుల తో పాటు రైతు లకు కూడా డబ్బులు ఇవ్వాల్సి ఉం టుం దని, త్వరలో జనరల్ బాడీ సమావేశం లో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. మృతదేహంతో బంధువులు ఆందోళన చేపడుతున్న సమయంలో హయ త్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగ రాజు గౌడ్ పర్యవేక్షణలో పోలీసు లు ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు చో టు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. మదర్ డైరీ సంస్థ ఇటు ఉ ద్యోగులకు జీతాలు, అటు పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు బిల్లులు చెల్లించలేని స్థితికి చేరుకుందని ఈ సంస్థను ఇక ఆ దేవుడే కాపాడాలని అక్కడికి చేరుకున్న కొందరు గుసగుసలాడుకోవడం వినిపించింది.చూడాలి మరి సుమారు 45 సంవత్సరాల చరిత్ర కలిగిన మదర్ డైరీ భవితవ్యం ఏ మలుపు తిరగనుందో.

## పరిగిలో రాజకీయ ఉద్రిక్తత

♦ బీఆర్ఎస్ కు మద్దతు తెలిపిన స్వతంత్ర అభ్యర్థిని తీసుకెళ్లే పోలీసుల ప్రయత్నం విఫలం



**పరిగి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. ఒకటవ వార్డు నుండి గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థి అక్కమ్మ, బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో తన తల్లిని బీఆర్ఎస్ నాయకులు కిడ్నాప్ చేశారంటూ అక్కమ్మ కుమారుడు బాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కొప్పుల మహేష్ రెడ్డి ఇంటికి చేరుకుని అక్కమ్మను తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, తాను తన స్వచ్ఛంద నిర్ణయంతోనే బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నానని అక్కమ్మ స్పష్టమైన ప్రకటన ఇవ్వడంతో పోలీసులు వెనుదిరిగారు. తరువాత మరోసారి అక్కమ్మను తీసుకెళ్లేందుకు పోలీసులు రావడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనతో జిల్లాలో రాజకీయ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. పోలీసులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ శాంతి భద్రతలను కాపాడేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం.



## ఐటీ కారిడార్లో రోడ్ల విస్తరణకు కసరత్తు



(మొదటి పేజీ తరువాయి...)

శనివారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్., జల మండలి అధికారి అశోక్ రెడ్డి ఐఏఎస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఐఏఎస్, ట్రాఫిక్-1 డీసీపీ జె. రంజన్ రతన్ కుమార్ తో పాటు టీజీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం.కవిత వివిధ శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా మాదాపూర్ లెమన్ ట్రీ హోటల్ నుంచి సైబర్ టవర్స్ వరకు, అక్కడి నుంచి మెడికోవర్ ఆస్పత్రి వరకు ఉన్న రహదారులను అధికారులు పరిశీలించారు. మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు, నెక్టర్ గార్డెన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సాఫీగా సాగకుండా అడ్డుపడుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రహదారి వెడల్పునకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలు, విద్యుత్ స్తంభాలు, నీటి పైప్ లైన్ల వంటి యుటిలిటీల మార్పుపై ఆయా శాఖల మధ్య సమన్వయం ఉండాలని అధికారులు ఆదేశించారు. పనులు జరిగే సమయంలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విస్తరణ పనుల ద్వారా ఐటీ కారిడార్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, ప్రయాణికుల భద్రత కూడా పెరుగుతుందని అధికారులు వెల్లడించారు.

# తుర్కాయంజాల్ ఓల్డ్ సిటీలో కలిపితే ప్రజల ఆగ్రహం చవిచూస్తారు

- శంషాబాద్,రాజేంద్రనగర్ జోన్ లతో కలిపి కొత్త కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- బిజెపి పార్టీ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహా రెడ్డి డిమాండ్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి):** హిందువుల ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంఐఎం నాయకులు అసదుద్దీన్ ఓవైసీ తో కలసి కుట్ర పన్నారని తుర్కయంజాల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి తీవ్రంగా మండి పడ్డారు.శనివారం రాగన్నగూడలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. 150 డివిజన్లతో నూతనంగా ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి లో హిందువులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, నగరంలో ముస్లింలు ఉన్న ప్రాంతాల్లో ఒక్కో డివిజన్ కు కేవలం15 నుంచి 20వేల మంది ఓటర్లు ఉండేలా డివిజన్ ను ఏర్పాటు చేసి,పట్టణ ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్న హిందూ ప్రాంతాల్లో 50నుంచి 70వేల ఓటర్లు ఉన్న ఏరియాను ఒక్క డివిజన్ గా ఏర్పాటు చేయడం చేయడం హిందువుల ప్రాతినిధ్యం తగ్గించడానికి అన్నారు. ఐదుగురు హిందువుల ఓట్లు ఒక్క ముస్లిం ఓటుతో సమానమని కొత్త డివిజన్ల ఏర్పాటు అద్దం పడుతుందన్నారు. పన్నుల రూపంలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూర్చుతున్న ప్రాంతాలను తీసుకుపోయి సీఎం రేవంత్ రెడ్డి ఓవైసీకి తాకట్టు పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తుర్కయంజాల్,బడంపేట్, మీర్ పేట్,తుక్కుగూడ, శంషాబాద్ ప్రాంతాలతో కలిపి కొత్త కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. భవిష్యత్తులో అనుకోని మలుపు తిరిగి ఎంఐఎం పార్టీ మేయర్ పీఠాన్ని అధిష్టిస్తే హిందువులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. తుర్కయంజాల్ మునిసిపాలిటీని ఓల్డ్ సిటీలో విలీనం చేయడంపై తుర్కయంజాల్ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ప్రజల సెంటిమెంటుతో ఆడుకుంటే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రజల మనోభావాలను గౌరవించాలని,లేనిపక్షంలో భవిష్యత్తులో భారీ ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ప్రజల మనోభావాలతో చెలగాటమాడిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదన్నారు. అసదుద్దీన్ ఓవైసీ సేవల్లో తరించేందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ దుశ్చర్యకు పాల్పడుతుందన్నారు. అనంతరం బిజెపి నాయకురాలు,మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. విలేకరుల సమావేశంలో కొత్త రామ్ రెడ్డి, బాచిగళ్ల రమేష్, కొంద్రు పురుషోత్తం, కరాడి అనిల్, కొలను రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్, దార వెంకటేష్, అరాని నాగరాజు, కాంచనేని దాసు, సురేష్ సాగర్, జ్ఞానేశ్వర్ చారి, మదన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ముస్తాబైన రామలింగేశ్వర స్వామి దేవాలయం

- దర్శనానికి విచ్చేసే భక్తులకు ఏర్పాట్లు పూర్తి





**మేడ్చల్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణంలో అతి పురాతనమైన శివాలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ దాక్షాయిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేసినట్లు ఆలయ చైర్మన్ ధాత్రిక రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేకమైన పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేస్తున్న భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ ధాత్రిక రాధాకృష్ణ తెలిపారు. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో కృష్ణమాచారి, భక్తులు బాలాజీ, శ్రీనివాసమూర్తి, దాత్రిక లక్ష్మణ్, శ్రీనివాస చారి, కనకాల నర్సింగ్, ఆకాష్, అంకిత్, జలంధర్ రెడ్డి, కార్తీక్, ఆర్యన్, దశరథ్, సంతోష్ చారిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేస్తున్నారని చైర్మన్ తెలిపారు.

# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 171 వారం అన్నదాన కార్యక్రమం

- హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం 171వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మల్లప్పగుట్టపై శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి కళ్యాణం



**తలకొండపల్లి ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామ సమీపంలో ఎత్తైన కొండలపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దశమి వార్షికోత్సవంలో భాగంగా నేడు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఏమిరెడ్డి కౌశల్య గౌరవ అధ్యక్షులు ఏమిరెడ్డి పాండురంగ రెడ్డి,ఆలయ ప్రెసిడెంట్ మ్యాకం పాండయ్యలు తెలిపారు.మల్లప్పగుట్టపై శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దశమి వార్షికోత్సవంలో భాగంగా స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ సిబ్బంది తెలిపారు.స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు,నాయకులు,భక్తులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# బైరామాల్ గూడ ఫ్లైఓవర్ కి మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టాలి

- తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఎల్బీనగర్ పరిధిలోని బై రాముల గూడా ఫ్లైఓవర్ బ్రిడ్జి కి మహాత్మా జ్యోతిరావు పూలే పేరు నామకరణం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికార ప్రతినిధి ఎల్బీనగర్ ఇన్చార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం ఎలాంటి త్యాగం చేయని వారి పేర్లు పెట్టడం సబబు కాదని ఈ సందర్భంగా అన్నారు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్తలు. ఆనాడే ఈ దేశంలో విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని చెప్పినటువంటి మహానుభావులు ఆయనకు భారతరత్న ఇవ్వాలి అని అన్నారు అనంతరం అయన ఫోటో కి పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడి కూడా ప్రజా భవన్ కు మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టారని ఎల్బీనగర్ లో బీసీ సమాజము బలంగా ఉందని అందుకే ఇక్కడ మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం కూడా పెట్టడం జరిగింది. కొందరు వ్యక్తుల పేర్లు పెట్టడంలో కొందరు నాయకులు ఎలాంటి త్యాగం, పోరాటం చేయకుండానే వారి వ్యక్తిగత స్వార్ధం కోసము వ్యక్తుల పేర్లు ఫ్లైఓవర్లకు పెట్టాలని తహతలాడుతున్నారు అలాంటి ధోరణి మంచిది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, హైదరాబాద్ ఇన్చార్జ్ బావన, మేడ్చెల్ మల్కాజిగిరి యువజన సంఘం అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాకాల నరసింహ, సింగం అరుణ్,,ఎన్టీఆర్ నగర్ డివిజన్ అధ్యక్షులు సంపత్ ప్రసాద్, కొత్తపేట డివిజన్ అధ్యక్షులు స్వామి ముదిరాజ్, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ పాఠశాలలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



**బాలాపూర్ ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి ):** చదువులతోపాటు ఆధ్యాత్మిక విలువలను, వినయం, విజ్ఞానం తో కూడిన సత్ప్రవర్తన కలిగిన విద్యార్థులుగా తయారు చేయడమే లార్డ్స్ స్కూల్ లక్ష్యంమని లార్డ్స్ పాఠశాల విద్యాసంస్థల చైర్మన్ వైస్ చైర్మన్ సిద్దాల బీరప్ప ,బెర్లు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం బడంగ్పేట్ లార్డ్స్ పాఠశాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని విద్యార్థుల ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శివుడు తాండవం చేసినట్లు, పార్వతి పరమేశ్వరుల వివాహం జరిగినట్లు, శివుడు ఆలహాన్ని మింగినట్లు, ఉపవాసం, జాగారణ, రుద్రాభిషేకం చేయడం వల్ల పాప విముక్తి కలుగుతుందని నమ్మకం లాంటి ప్రదర్శనలను విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించిన తీరు చూపరులను ఆకట్టుకుందన్నారు. అనంతరం విద్యార్థులను ప్రశంసిస్తూ తమ విద్యాసంస్థలు విద్యార్థులను పాఠంశాలతో పాటు ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, పాఠశాల ప్రిన్సిపల్ రామిడి సంతోష్, ఇంచార్జ్ రేఖ సాగర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బాలంరాయి ప్రాంతానికి చెందిన కశిక రాజు సతీమణి గీత అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.అవసరమైన శస్త్రచికిత్స కోసం ఆర్థిక సహాయం కోరుతూ కుటుంబ సభ్యులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను సంప్రదించారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే తన కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేయించగా, ప్రభుత్వం నుంచి రూ.2,50,000 విలువైన ఎల్ ఓ సి మంజూరైంది. శనివారం తుకారాంగేట్ లోని తన నివాసంలో ఎమ్మెల్యే గీతకు మంజూరైన ఎల్ ఓ సి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ గీత త్వరగా కోలుకుని ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఎల్ ఓ సి అందజేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు స్వర్ణ పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకలకు భక్తులకు సౌకర్యాలు కల్పించాలి: జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి పోస్టాఫీస్ వెనుక ఉన్న శివాలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆలయ కమిటీని కోరారు.శనివారం ఆలయాన్ని సందర్శించిన జంపన ప్రతాప్ శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడి, శివరాత్రి రోజున భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున తాగునీరు, క్యూలైన్, పారిశుద్ధ్య ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని సూచించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఈ. శ్రీనివాస చారి మాట్లాడుతూ, మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఉదయం 6 గంటలకు పార్వతి పరమేశ్వరుల కళ్యా ణం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక పూజలు, అభిషేకా లు, రాత్రి జాగరణ కార్యక్రమం కూడా ఉంటుందని వెల్లడించారు. రాధాకృష్ణ ముదిరాజు, రాజు ముదిరాజు పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్ తీగలు తొలగింపు బంచ్ కేబుల్ ఏర్పాటు





**బోయినపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి పెన్షన్‌లైన్ బజార్ ప్రాంతంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు డీఈ వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లడంతో టీజీపీడీసీఎల్ అధికారులు శనివారం స్పందించి పాత తీగలను తొలగించి బంచ్ కేబుల్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు కాలక్రమేణా దిగజారిపోవడంతో ఈదురుగాలులు వీచినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యను డీఈ వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని అన్నారు.బస్తి వాసుల తరపున డీఈ వేణుగోపాల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జేపీ యువసేన ప్రతినిధులు షకీబ్, ఆజాం, నజీర్‌లు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## గన్‌బజార్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహణ

- **విద్యార్థులకు క్రీడా సామగ్రి బహూకరిస్తున్న క్రీడా కోచ్ ఫౌండేషన్ చైర్మన్ సాయిబాబా, టీ ఎన్ శ్రీనివాస్**







**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 14. (ప్రజా జ్యోతి):** రసూల్‌పురా వార్డు–2 పరిధిలోని గన్‌బజార్ ప్రభుత్వ జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో శనివారం క్రీడోత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధి కోసం పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీలకు క్రీడా కోచ్ ఫౌండేషన్ చైర్మన్ సాయిబాబా సహకారం అందించారు.ఈ సందర్భంగా పరుగుపందెం, స్కిప్పింగ్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ వంటి క్రీడా పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి బహూకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, గణేష్ , స్ఫూర్తి స్కూల్ ప్రిన్సిపాల్ మేడం, పీఈటీ మేడం, సర్ పాల్గొన్నారు. అలాగే టీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు వహాబ్ , అమీర్, సజీద్, నరసింహ, ప్రవీణ్, అంతర్జాతీయ క్రీడాకారుడు భూపాల్ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ కూడా పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# ఈనెల 22న బిసి సింహ గర్జన విజయవంతం చేయాలి

- **పిలుపునిచ్చిన బేరి రామచందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** బీసీవై పార్టీ బోడె రాంచెంద్రయాదవ్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే బీసీల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణలో బీసీలకు రాజ్యాధికారంకు మద్దతుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. ముఖ్య కూడలి హైదరాబాద్ పట్టణ నడిబొడ్డున గల బీసీవై పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే 22న సింహ గర్జన పోస్ట ర్ఆవిష్కరణ జరిగింది.సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీలకు మద్దతుగా తెలుగు రెండు రాష్ట్రాల చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం పాల్గొని విజయవాడలో జరిగే బీసీల సింహగర్జన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ తాను కూడా విజయవాడలో జరిగే సింహగర్జనకార్యక్రమంలో కార్యవర్గంతో సహా పాల్గొంటారని పేర్కొనడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సహకారంతో బహుజన రాజ్య అధికారం కోసం ఈ సింహగర్జన పునాదిరాయిగా ఉంటుందని బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఇరు రాష్ట్రాల నుండి పాల్గొని సహకరించాలని బోడె రామచంద్ర యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ లందరూ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన రాజ్యం కోరుకునే పెద్దలందరూ కార్యకర్తలు నాయకులు అభిమానులు అందరూ ముఖ్యంగా యువత మహిళలు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని విజయవాడలో జరిగే సింహ గర్జనలో అందరు పాల్గొనాలని అభ్యర్థించారు ముఖ్యంగా ఈ కార్యక్రమానికి బోడే రామచంద్ర యాదవ్ కి తెలుగు రెండు రాష్ట్రాల చైర్మన్గా,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన బీసీ నాయకులు కార్యకర్తలు కాకుండా తెలంగాణ రాష్ట్రం నలుమూలలనుండి కూడా కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది. తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బిసివై పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ఓరుగంటి వెంకటేష్ యాదవ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,,ఆర్గనైజర్ సెక్రెటరీ హరి కృష్ణ చారి మరియు ఉపాధ్యక్షులు ఈశ్వరన్న ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం యువజన విభాగం అధ్యక్షులు సుమన్, రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక గౌరవ సలహాదారులు పట్లూరి కృష్ణమోహన్,శేర్లింగంపల్లి మాదాపూర్ యాదవ్ సంఘం పెద్దలు ఎర్రగుంట్ల వెంకటేష్ యాదవ్, పల్నాడు యాదవ సంఘం నాయకులు, సినిమా డైరెక్టర్ మురళి యాదవ్,యాదవ్ కులాల జేఏసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, బీసీవై పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్ యాదవ్, బీసీ నాయకులు ఈశ్వరయ్య గౌడ్, తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ విజయవంతం చేయడం జరిగింది.

## ఎన్నికైన కాలనీల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి)** స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యుల కూన శ్రీశైలం గౌడ్ సూరారం డివిజన్ లోని కృష్ణా నగర్ మరియు ఇందిరా నగర్ కాలనీల నుండి ఎన్నికైన నూతన అధ్యక్షులు బషీర్ మరియు సాజిద్ మరియు వారి కార్యవర్గం అందరూ స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తమ కాలనీలలో గల సమస్యలను వారికి వివరించారు.వారి సమస్యలను సాధ్యమైనంత తొందరలో పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు శ్రీశైలం గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణానగర్ మరియు ఇందిరా గాంధీ నగర్ కాలనీ వాసులతో పాటు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమరులైన సైనికుల త్యాగాలకు గుర్తుగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర సైనికుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ కూకట్పల్లి ఏవీ రాజు కాలనీలో జాతీ య బీసీ సంఘం కార్యదర్శి అభిరామ్ గౌడ్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జగద్గిరిగుట్ట డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అమరులైన సైనికులకు సంతా పం తెలియజేశారు. అనంతరం జగన్ మాట్లాడుతూ ఉగ్రవాదుల ఆత్మహుతి దాడిలో అమరులైన వీర సైనికుల త్యాగాలు దేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. 2019 ఫిబ్రవరి 14వ తేదీన జరిగిన ఈ ఘోర సంఘటన యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరచిందన్నారు. సైనికుల త్యాగాలను వృధా కానివ్వకుండా నేటి యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, సునీల్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు

- **బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని నిజాంపేట్ శ్రీ మాత నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ శక్తానందాగిరి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పంచభూత లింగార్చన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. పంచభూత లింగార్చన ద్వారా ప్రకృతి తత్త్వాల పట్ల మనలో గౌరవ భావం పెంపొందుతుందని, సమాజంలో శాంతి, ఐక్యతలు నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, పెద్దిరెడ్డి సుజాత, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, మాజీ సర్పంచ్ నాగేష్ చారి, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, అజయ్ చౌదరి, మేకల మధుసూదన్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రదీప్, అజయ్ చౌదరి, బిక్షపతి, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్, సాయి, మహిళా నాయకురాలు లలిత, మరియు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# సీపీ సజ్జనార్ చేతుల మీదుగా మహమ్మద్ అహ్మద్ అలీకి ఉత్తమ అవార్డు

- సైబర్ మోసాలపై అవగాహన కల్పనకు గుర్తింపు
- బాధ్యత మరింత పెరిగిందన్న అహ్మద్ అలీ





**బోయిన్ పల్లి, ఫిబ్రవరి14 (ప్రజా జ్యోతి):** సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఓల్డ్ బోయిన్ పల్లికి చెందిన కానిస్టేబుల్ మహమ్మద్ అహ్మద్ అలీకి హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ చేతుల మీదుగా "ఉత్తమ అవార్డు" ప్రదానం చేయబడింది. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రజలు, మైనారిటీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ముఖ్యంగా విద్యార్థులు, యువతలో చైతన్యం కల్పించడమే తన లక్ష్యమని మహమ్మద్ అహ్మద్ అలీ తెలిపారు.బెట్టింగ్ యాప్స్, ఫేక్ ఏపీకే ఫైల్స్, నూతన రకాల ఆన్‌లైన్ మోసాలకు యువత బలైపోతున్నారని, అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ప్రతిరోజూ 60 సెకన్ల అవగాహన వీడియోలను పోస్ట్ చేస్తూ, ప్రస్తుతం 10 వేల మందికి పైగా ఫాలోవర్స్ సంపాదించారని తెలిపారు.పోలీస్ శాఖతో పాటు వివిధ విభాగాల అధికారులు కూడా తనను ఫాలో అవుతుండటం గర్వకారణమన్నారు.ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరింత శ్రద్ధగా ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తానని మహమ్మద్ అహ్మద్ అలీ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నదీమ్ పటేల్ మాట్లాడుతూ, తన తమ్ముడు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తూ సీపీ సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం తమ కుటుంబానికి గర్వకారణమని అన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన దుస్తులను, అందుబాటు ధరలలో అందించాలి

- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ):** వినియోగదారుల మనసు చూరాగొనేలా వ్యాపార నిర్వహణ ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బేగంపేట డివిజన్ ప్రకాష్ నగర్ లో ఇంతియాజ్, మున్వర్అలీ లు నూతనంగా ఏర్పాటు చేసిన డెక్కన్ గార్మెంట్స్ షోరూమ్ ను శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక లావాపేక్ష లేకుండా వినియోగదారులకు అందుబాటు ధరలలో ఉండేలా చూడాలని, దీంతోపాటు నాణ్యమైన దుస్తులను అందిస్తే త్వరితగతిన వ్యాపార అభివృద్ధి జరుగుతుందని సూచించారు. నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రమేష్, రమాదేవి, అరుణ్, సృజిత్ గౌడ్, కరుణాకర్, శ్రీనివాస్ రెడ్డి, టోచర్, నరేష్, బాబు, పర్వేజ్, జాను తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.



**తలకొండపల్లి ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి ):** భక్తి భావంతోనే ఆధ్యాత్మికత సాధ్యమని,ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ ఆశ్రమంలో నిర్వహించిన యజ్ఞ మహోత్సవం,నవగ్రహాల ప్రత్యేక పూజలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శనివారం ప్రముఖ జ్యోతిష్యులు మోల్లూరి వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో దేవాలయా ప్రాంగణంలో నిర్వహించిన యజ్ఞ మహోత్సవం,నవగ్రహాలకు ప్రత్యేక పూజలు,విగ్నేశ్వర స్వామి అఖండ దీపారాధన,మంటపారాధనఆగమ విధాన పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...శ్రీ పంచ పల్లవేశ్వర స్వామి వేడుకలను ఆలయ ప్రాంగణంలో బ్రాహ్మణుల వేద మంత్రోచ్ఛరణల మధ్యన ఇక్కడ నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ చెన్న కేశవ్ రెడ్డి, కడ్తాల్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్ మాజీ సర్పంచ్ కేశవులు,ఎంఆర్ఎఫ్ షోరూమ్ ఎమిరెడ్డి రంగారెడ్డి,గ్రామ వార్డు సభ్యులు రాకేష్,బ్రాహ్మణులు గూడా హరిహర ప్రసాద్,రాజారాం శర్మ,శ్రీధర్ శర్మ,ఆంజనేయ శర్మ,భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- కాటేదాన్ లోని సాయి మోడల్ స్కూల్ లో నిర్వహించిన రోబోటిక్స్ సైన్స్ ఫెయిర్ సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ):** విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ లోని సాయి మోడల్ స్కూల్ లో నిర్వహించిన రోబోటిక్స్ సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల రోబోటిక్ నమూనాలను, సైన్స్ ప్రాజెక్టులను ఆయన ఆసక్తిగా తిలకించి, వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూనేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు చిన్నతనం నుండే ఇటువంటి నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదపడతాయని ఆయన కొనియాడారు. విద్యార్థులు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఇంతటి చక్కని ప్రదర్శనను ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ ప్రభంజనం టెంపోను గ్రేటర్ లో కొనసాగిస్తాం

- బాలానగర్ కాంగ్రెస్ నేతలు





**బాలానగర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ప్రభంజనంను అంతే ప్రభంజనంతో త్వరలో జరగబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సాధిస్తామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం బాలానగర్ డివిజన్ లోని ఇందిరానగర్ లో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్లోని బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపట్ల బూత్ స్థాయి కార్యకర్తలతో విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ ప్రతీ ఒక్క బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేసే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి కార్యకర్త తనకు అప్పజెప్పిన పనులను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, కాంగ్రెస్ పార్టీ అభిమానులను, సానుభూతి పరులను తక్షణమే గుర్తించి వివరాలను సేకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధం జరుగుతున్న సమయంలో సైన్యంలో సైనికులు ఏవిధంగా నైతే విరచిత పోరాటం చేస్తూ ముందుకు సాగుతారో అదే విధంగా కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలు కూడా అలాగే వీరోచితంగా కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. ఒక మాటలో చెప్పాలంటే సర్జికల్ స్ట్రైక్ ఏవిధంగా జరిగిందో అదేవిధంగా బూత్ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు సర్జికల్ స్ట్రైక్ చెయ్యాలని పిలుపునిచ్చారు. కష్టపడితే విజయం తథ్యమని, ఇప్పటి నుండే కార్యాచరణను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బంధిగా నరసింహ, మైనారిటీ నాయకులు అడ్వకేట్ హుస్సేన్, ఆకుల నరేందర్ ముదిరాజ్, మట్టే ప్రసన్న కుమార్, ఓబీసీ నరేష్, మాదరీ శ్రీనివాస్, ముప్పూరి బాలరాజు, సోనూ అర్షద్, గజానంద్ శేఖర్, జిల్లా శివ, ఇమ్రాన్, ముస్తఫా, సోహైల్, అక్రమ్, రుక్మోద్దీన్, జమ్మూ, శ్రీకాంత్, పీటర్, రాము, షేక్ సావుద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సోదరుని కలిసిన గుజ్జుల మహేష్



**తలకొండపల్లి ఫిబ్రవరి14 (ప్రజా జ్యోతి):** కోడంగల్ నియోజకవర్గంలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మూడుకి మూడు కౌన్సిల్ చైర్మన్ దక్కించుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది.ఈ సందర్భంగా కోడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయ వేతనానికి కారణమైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డిని రేవంత్ రెడ్డి మిత్ర మండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు అసిఫ్ అలి,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షాహెద్ సిద్దిలు శనివారం తిరుపతి రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు.అనంతరం కొడంగల్ నియోజకవర్గంలో మున్సిపాలిటీ ఎన్నికలలో విజయ దుందుభి మోగించడం పట్ల ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలు ఇబ్బందులు పడకుండా తాత్కాలిక మరమ్మతులు

- బాపూజీనగర్‌లో పవర్ బోర్ల వద్ద పరిస్థితిని పరిశీలిస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి
- విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను పర్యవేక్షిస్తున్న మాజీ ఉపాధ్యక్షుడు



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి14. (ప్రజా జ్యోతి):**కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయిన్‌పల్లి బాపూజీనగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న పవర్ బోర్లకు రెగ్యులరైజేషన్ పేరుతో టీజీఎస్పిడిసిఎల్ శాఖ విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో స్థానికులకు నీటి సమస్యలు తీవ్రంగా మారాయి. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి స్పందించి అధికారులతో రెండు రోజులుగా చర్చలు జరిపారు.విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల రానున్న వేసవికాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరగా, వారు తాత్కాలికంగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.ఈ సందర్భంగా జక్కుల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కంటోన్మెంట్ బోర్డు అధికారులు స్పందించి విద్యుత్ శాఖకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరామని తెలిపారు.అవసరమైతే తన సొంత నిధులతోనే బకాయిలు చెల్లించి ప్రజలకు నీటి ఇబ్బందులు రాకుండా చూస్తానని హామీ ఇచ్చారు.తాత్కాలిక పునరుద్ధరణ కోసం అవసరమైన విద్యుత్ వైర్లు మరియు ఇతర సామగ్రిని తన స్వంత నిధులతోనే ఏర్పాటు చేయించినట్లు తెలిపారు.ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.స్థానికులు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలి

- టీఆర్పీ మండల అధ్యక్షుడు కునుకుర్తి అశోక్
- చేవెళ్ల న్యాయవాదుల నిరవధిక దీక్షకు కునుకుర్తి అశోక్ సంఘీభావం





**చేవెళ్ల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):**న్యాయవాద రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని ప్రముఖ న్యాయవాది టీఆర్పీ మండల అధ్యక్షుడు కునుకుర్తి అశోక్ అన్నారు. చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలనే డిమాండ్‌తో నిర్వహిస్తున్న నిరవధిక దీక్షకు ప్రముఖ న్యాయవాది, టీఆర్పీ మండల అధ్యక్షుడు కునుకుర్తి అశోక్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాద రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒక వేళ ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోతే తాను ఆమరణ నిరాహార దీక్షకు కూడా సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. ఇప్పటి వరకు అనేక మంది న్యాయవాదులపై హత్యలు, దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడంలో విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అత్యవసరమని, లేకపోతే ఇలాంటి సంఘటనలు మరింత పెరిగే అవకాశముందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బురాన్ సత్యానందం, జైపాల్, డి. శ్రీనివాస్, తలారి ప్రకాశం, సి. హెచ్. రవీందర్, సాయి రామ్, ఎం. మహేష్, బి. ఆనంద్, గుట్టల శేఖర్, తెలుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు ప్రారంభం

- మూడు రోజులపాటు ఘనంగా మహాశివరాత్రి మహోత్సవ వేడుకలు





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ లోని చిన్న అనంతగిరి శివాలయం మహాశివరాత్రి సందర్భంగా 51వ మహాశివ రాత్రి వేడుకలు ప్రణాభక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం గణపతి హోమం, తో రెండవ రోజు ఉదయం 3 గంటల సమయం నుండి శివాలయంలో అభిషేక కార్యక్రమాలు పెద్ద ఎత్తున భక్తులంతా వచ్చి ప్రతి సంవత్సరం లాగే దర్శించుకుంటారు. దాదాపుగా గత సంవత్సరంలో 50 వేల పైన చేరుకున్న దర్శించుకున్నారు. ఈ సంవత్సరం 60 వేల నుంచి 70 వేల భక్తులు రానున్నట్టుగా అంచనా వేసి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసాము పోలీస్ సిబ్బందితోపాటు విద్యుత్ శాఖ కూడా ప్రతి ఒక్క అధికారి చిన్న అనంతగిరి శివాలయానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సహకరిస్తున్నారు. వారికి ప్రణవ్ భక్త సమాజం కృతజ్ఞతలు తెలిపారు.మూడవ రోజు సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని గత 50 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున వచ్చి దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు. ఇప్పటికే చుట్టుపక్కన ఉన్న గ్రామస్తులు అందరికీ ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో ఆహ్వానం పలికారు.దేవాలయం వద్ద నిర్వహించిన ఏర్పాట్లను రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ రావు, అత్తాపూర్ సిఐ నాగేశ్వర రావు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రణవభక్త సమాజం అధ్యక్షుడు మెండ్ర నరసింహ, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కోశాధికారి హరినాథ్, కార్యదర్శులు హరినాథ్, రావుల గండయ్య, , ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు,మ్యాడం మధుసూదన్, జయానంద్ రెడ్డి,స్వప్న విజయ్ కుమార్, శృతి మహేశ్వర్ రెడ్డి, అయిలయ్య, సుధాకర్ రెడ్డి, మ్యాడం రాము, కిరణ్ చారి, కృష్ణ,నరేందర్,వెంకటేష్, నర్సింగ్ రావు,కొంగళ్ల ప్రసాద్, సురేందర్, తాటి రాజు, పవన్ భారతి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మున్సిపాలిటీ యెన్కెపల్లి 9వ వార్డ్ కౌన్సిలర్‌కు శుభాకాంక్షలు

- ముదిగొండ ప్రభాకర్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన బాల్ రాజ్





**మొయినాబాద్: ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి 9వ వార్డ్‌లో బీజేపీ తరపున విజయం సాధించిన కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా బల్ రాజ్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసంతో గెలుపొందిన ప్రభాకర్ యాదవ్ వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో రవి ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని కౌన్సిలర్‌ను అభినందించారు. నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. యెన్కెపల్లి ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల కోసం నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## దక్షిణ భారత కన్వీనర్‌గా యర్రం శ్రీరాం రెడ్డి నియామకం



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** భారతదేశంలో ప్రముఖ ప్రజాస్వామ్య రైతు సంస్థగా పేరొందిన భారతీయ కిసాన్ సంగతన్ (బీకేఎస్) దక్షిణ భారత కన్వీనర్‌గా యర్రం శ్రీరాం రెడ్డిని నియమించింది. రైతుల సమగ్ర అభివృద్ధి, స్వావలంబన, ప్రభుత్వ పథకాల అమలు బలోపేతం దిశగా ఈ నియామకం కీలకంగా భావిస్తున్నారు. దక్షిణ భారత రాష్ట్రాలలో వ్యవసాయ నూతన సాంకేతికత, రైతు సంక్షేమం, ప్రభుత్వ పథకాల లబ్ధి రైతులకు చేరేలా సమన్వయం చేయడం తన ప్రధాన లక్ష్యమని శ్రీరాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పంట బీమా పథకాలు సమర్థంగా అమలు చేయడం, అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు (ఏంఎస్ పి) హామీ ఇవ్వడం, సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయడం, అప్పుల బారిన పడిన రైతులకు ఉపశమనం కల్పించడం వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు దేశానికి వెన్నెముక మాత్రమే కాక జీవనాడి అని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన బీకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్ జాతీయ కన్వీనర్ యర్రం వెంకటరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పీఎం కిసాన్ సమాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల చివరి రైతు వరకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో భారాసకు మంచి ఫలితాలు

- చిర్ర రవీందర్ యాదవ్
- అధికారాన్ని అడ్డం పెట్టుకొని గెలిచింది గెలుపే కాదు
- గులాబీ సైనికులు విరోచితంగా పోరాడారు
- వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**మున్సిపల్ ఎన్నికల్లో భారాస మంచి ఫలితానలు సాధించిందని శేరిలింగంపల్లి యువ నేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు.భారాస కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని కితాబిచ్చారు.కాంగ్రెస్, బీజేపీని అడ్డుకున్నామన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి కాంగ్రెస్ పార్టీ కొన్ని చోట్ల గెలిచిందన్నారు.ఈ ఎన్నికల్లో గులాబీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని, కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేసిన కుట్రలను తట్టుకొని భారాస 750 పైగా వార్డుల్లో విజయం సాధించిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామన్న ఆయన.. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని అన్నారు. చాలాచోట్ల అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. డబ్బుతో గెలిచిన ఎన్నికలు ఎప్పటికి నిలబడవన్నారు. వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లోనూ గట్టి పోటీని ఇవ్వడమే కాకుండా.. అన్ని డివిజన్ లను గెలుచుకునేలా పోరాటం చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## వీర జవాన్లకు సంస్కృతి స్కూల్ నివాళి

- అమరవీరుల జ్ఞాపకార్థం మౌన నివాళి




**చేవెళ్ల, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని సంస్కృతి పాఠశాలలో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి అమరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి తమ గౌరవాన్ని తెలియజేశారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన జవాన్ల త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. దేశ భద్రత కోసం సైనికులు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని వారి త్యాగం ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. విద్యార్థులు దేశ భక్తి గీతాలు ఆలపిస్తూ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా 110 ఖాతాలు డీఫ్రీజ్ : డీసీపీ సాయి మనోహర్

- సంతోషం వ్యక్తం చేసిన ఖాతాదారులు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** సైబర్ నేరాల దర్యాప్తులో భాగంగా బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ అయిన ఖాతాదారులకు ఉపశమనం కల్పించేందుకు ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని ఆడిటోరియం లో నిర్వహించిన ప్రత్యేక డీ–ఫ్రీజ్ ఖాతాల మేళా లో ఎన్ఓసి లు అందజేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డీసీపీ టి.సాయి మనోహర్ మాట్లాడుతూ.. నిజమైన ఖాతాదారుల సమస్యలను పరిష్కరించేందుకు, వారికి త్వరితగతిన న్యాయం చేసేందుకు ఈ ప్రత్యేక డీ–ఫ్రీజ్ ఖాతాల మేళాను నిర్వహించామన్నారు.ఈ మేళా సందర్భంగా ఎన్ ఎస్ సి ఆర్ పి ద్వారా ఫ్రీజ్ చేసిన 110 బ్యాంక్ ఖాతాలను పరిశీలించి ఖాతాదారుల వివరాలు, లావాదేవీలపై సైబర్ క్రైమ్స్ పోలీసులు సవివరంగా ధృవీకరణ,విశ్లేషణ నిర్వహించామని తెలిపారు. నిజమైన ఖాతాదారులను గుర్తించి, చట్టపరమైన విధానాలను అనుసరించి వారి ఖాతాలను డీ–ఫ్రీజ్ చేశామన్నారు. ఖాతాదారులకు సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, ఖాతాల దుర్వినియోగాన్ని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు.ఈ కార్యక్రమం ద్వారా అసలైన ఖాతాదారులకు ఉపశమనం లభించడంతో పాటు, సైబర్ నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సైబర్ మోసాల కేసుల్లో బాధితులు వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కు కాల్ చేయడం లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా,మోసానికి సంబంధం ఉన్న అనుమానిత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలను గుర్తించి, మోసపోయిన డబ్బు మరింతగా మళ్లించకుండా, బాధితుల నిధులను రక్షించేందుకు వెంటనే ఫ్రీజ్ చేస్తారన్నారు.ఈ దర్యాప్తు ప్రక్రియలో భాగంగా,కొన్ని బ్యాంక్ ఖాతాలు లావాదేవీల సంబంధాల కారణంగా ముందస్తు చర్యగా ఫ్రీజ్ చేసినప్పటికీ, ఆ ఖాతాదారులు నేరుగా మోసాలకు సంబంధం లేని వ్యక్తులని గుర్తించామని తెలిపారు.ఎన్ఓసిష అందుకున్న ఖాతాదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి, సేవకు చిరునామా... "అత్తెలి అనంత్ రెడ్డి"

- ఎలాంటి సమస్య ఉన్నా పరిష్కారం అయ్యేదాకా పోరాడే తత్వం
- యువతను ప్రోత్సహిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న నేత
- బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి
- మున్సిపల్ ఎన్నికల్లో ఆయన సతీమణి మనీష జయకేతనం





**చేవెళ్ల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** అత్తెల్లి అనంత్ రెడ్డి పేరు చేవెళ్ల మున్సిపాలిటీలో మార్మోగిపోతోంది. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతంతో పాటు ఇప్పటికే అనేక అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆయన మున్సిపల్ ఎన్నికల్లో ఆయన సతీమణి మనీషాను 12 వ వార్డు నుంచి గెలిపించుకున్నారు. వాస్తవానికి ఈ వార్డులో 2 వేల పైచిలుకు ఓట్లు ఉండగా.. ఇందులో 600 దాకా ముస్లిం మైనార్టీ ఓట్లు ఉన్నాయి. మరో 400 ఓట్లు నాన్ లోకల్, మిస్సింగ్ ఓట్లు నమోదయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన విజయ కేతం ఎగరవేసి అంచనాలను తారుమారు చేశారు. తన సతీమణి మనీషా అనంత్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించడం, కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం ఒక ఎత్తు అయితే... ప్రజల్లో, ముఖ్యంగా యూత్ లో ఆయనకు ఉన్న క్రేజ్ కలిసి వచ్చిందని చెప్పవచ్చు. అనేక మంది ముస్లింలు కూడా బీజేపీకి ఓటు వేశారంటే.. ఆయనకు ప్రజల్లో ఉన్న పేరు ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

**ఏబీవీపీ నుంచి ప్రస్థానం ప్రారంభించి..** అనంత్ రెడ్డి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించన అనంత్ రెడ్డి అంచెలంచెలుగా ఎదిగి మున్సిపల్ అధ్యక్షుడిగా ఎన్నోకోబడ్డారు. ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు అండగా నిలబడే స్వభావం, ఆధ్యాత్మిక దేవాలయాలకు తోచిన ఆర్థిక సహాయాలు అందించడం, కార్యకర్తల సమస్యలను స్వయంగా వెళ్లి పరిష్కరించే నైజం ఆయనకు ప్రజల్లో మంచి పేరు తీసుకువచ్చాయి. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. ఈ లక్షణాలన్నీ ఆయన సతీమణి గెలుపుకు ఉపయోగపడ్డాయి.

**పార్టీ కార్యక్రమాల్లో ముందుంటే నేత...** బీజేపీ ఎలాంటి కార్యక్రమం తీసుకున్నా, ప్రధాని మోదీ, రాష్ట్ర బాధ్యులు ఏ పిలుపునిచ్చినా అనంత్ రెడ్డి ముందుంటాడు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు నిరసనగా ధర్నాలు చేయాలన్నా, నిరసనలు తెలుపాలన్నా.. ఆయనే ముందు వరుసలో నిలబడతాడు. ఈ లక్షణాలే ఆయనకు కార్యకర్తలకు మరింత దగ్గర చేశాయి. ఆయన సైతం కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా.. వెంటనే స్పందిస్తారు. తోచిన సాయం చేయడమో.. పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లడమో చేస్తారు.

## ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి యువ నాయకుడు జాపాల సుధాకర్





**మహేశ్వరం, ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి):** ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి హిందూ టైగర్ యోగి ఆదిత్యనాథ్ ని తుక్కుగూడ జిహెచ్ఎంసి బిజెపి యువ నాయకుడు జాపాల సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్తరప్రదేశ్ జైళ్ల శాఖ మంత్రి సివిల్ డిఫెన్స్ పోలీస్ శాఖ మంత్రి గారైన ధర్మవీర్ ప్రజాపతి ని కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేయడం జరిగింది. తెలంగాణ నుండి వచ్చామని మీలాంటి మహానుభావుడిని దర్శించుకోవడం మా భాగ్యమని అయోధ్య రామయ్య తో పాటు మరో హనుమంతుడిని అంటే యోగి ని కూడా దర్శించుకున్నామని యోగి తో విన్నవించడం జరిగింది. నా జీవితంలో మీలాంటి మహానుభావుడిని కలవడం మా అదృష్టమని యోగి తో దాదాపు 20 నిమిషాలు గడిపిన సందర్భం జీవితంలో మరువలేనిదని జాపాల సుధాకర్ పత్రిక ముఖంగా తెలిపారు.

## ఫారెస్ట్ అధికారుల తనిఖీల్లో పట్టుబడిన కట్టెల లోడు






**మహేశ్వరం, ఫిబ్రవరి 14,(ప్రజా జ్యోతి):** మహేశ్వరం మండలం సిరిగిరిపురంలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 61అక్రమంగా చెట్లను నరికివేయించి డీసీఎం లో తరలిస్తుండగా మహేశ్వరం గేట్ వద్ద తనిఖీల్లో భాగంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఫ్ఆర్ఓ తనిఖీ చేసి ఫారెస్ట్ ఆఫీసర్ కట్టెల రోడ్డుతో వెళ్తున్న డీసీఎం ను అదుపులోకి తీసుకున్నారు, వాటిలో వేప, తుమ్మ ,టేకు ,వంటి వివిధ రకాల 15నుండి 20సంవత్సరాల చెట్లను గుర్తించి 30నుంచి 40 పెద్ద పెద్ద చెట్లను గుర్తించడం జరిగింది. ఒక డీసీఎం పట్టుకోగా ఇంకొక డీసీఎం మొక్కలను నరికిన స్థలములనే గుర్తించిన ఫారెస్ట్ అధికారులు.

## నేడు తలకొండపల్లి లక్ష్మీనరసింహా స్వామి గుట్టపై మహాశివరాత్రి ఉత్సవాలు

- వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం
- హాజరు కానున్న దైవ సామానులు నాగ సాధువులు
- అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయండి
- తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వేంకటేశ్



**తలకొండపల్లి ఫిబ్రవరి14 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి ఈశాన్యంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తెలిపారు.ఈ శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి నాగస్వాదువులు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించెదరని ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రం శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్,రెలారే రేలా గంగా ప్రముఖ డ్యాన్సర్ జానులిరీలు పాల్గొని ప్రజలకు ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించెదరని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పిఏసి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** పాక్ ఉగ్రమూకల దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు నేలకొరిగి, అమరులైన బ్లాక్ డే రోజు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఆ వీరులను స్మరించుకుంటూ యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎ.ఎస్ రాజు నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూపాక్ ఉగ్రమూకల దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు నేలకొరిగి, అమరులైన బ్లాక్ డే రోజు అని,దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారికి ఘన నివాళులర్పిస్తున్నాం అని,అమర వీరుల ప్రాణాలు వెలకట్టలేనివి అని, పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహా రక్త దానం శిబిరం నిర్వహించడం వారికి మనం ఇచ్చే ఘన నివాళులు అని,యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ వారు అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని,అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, మంచి స్పందన వచ్చినది అని,అన్ని దానంల కన్నా రక్తదానం గొప్పది అని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా తప్పనిసరిగా రక్తదానం చేయాలని, నిండు ప్రాణాలను కాపాడిన వారు అవుతారు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ఇతర ప్రాణాలు కాపాడిన దైవ సమానులు అవుతారు అని కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛంద గా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ స్టేట్ కన్వీనర్ గవ్వల భారత్ కుమార్, హైదరాబాద్ కన్వీనర్ రుద్ర అభిరామ్ గౌడ్,కో కన్వీనర్ శివ గౌడ్, ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించడం జరిగినది. నాయకులు,సంజీవ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దొడ్ల రామ కృష్ణ గౌడ్, శివరాజు గౌడ్, పోశెట్టి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# సులేమాన్ నగర్ లో ఏసీ షాప్ యజమానిపై వ్యక్తి దాడి

- కారు అద్దాలు ధ్వంసం, ఏసీ షాప్ కు నిప్పు పెట్టిన దుండగుడు
- నిందితుడు మహమ్మద్ సల్మాన్ అరెస్ట్, రిమాండ్ తరలింపు





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** ఏసీ షాప్ యజమానిపై ఓ వ్యక్తి దాడి చేసి, కారు అద్దాలను ధ్వంసం చేసి షాప్కు నిప్పు పెట్టిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ అక్బర్ హిల్స్ లో చోటుచేసుకుంది.అత్తాపూర్ సిఐ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ టప్పా చబుత్రలో నివాసముండే సయ్యద్ ఫుర్ఖన్ సులేమాన్ నగర్ డివిజన్లోని అక్బర్ హిల్స్ లో గత 5 ఐదు సంవత్సరాల నుండి సెకండ్ హ్యాండ్ ఏసీల వ్యాపారం చేస్తున్నాడు. ఈ నెల 12న హకీమ్ హిల్స్ కు చెందిన మహమ్మద్ సల్మాన్, సయ్యద్ ఫుర్ఖన్ ఏసీ షాప్ లోకి అక్రమంగా చొరబడి ఫుర్ఖన్ పై కర్రతో దాడి చేశాడు. షాపు పక్కనే పార్క్ చేసిన ఫుర్ఖన్ స్నేహితుడు పర్వేజ్ స్కార్పియో కారు అద్దాలను ధ్వంసం చేసి అనంతరం ఏసి షాప్కు నిప్పు అంటించాడు. తనపై దాడి చేయడమే కాకుండా షాప్కు నిప్పంటించిన మహమ్మద్ సల్మాన్ పై బాధితుడు సయ్యద్ ఫుర్ఖన్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫుర్ఖన్ ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు సల్మాన్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## మొయినాబాద్ మున్సిపాలిటీలో బీజేపీకి 4 వార్డులు కైవసం

- 4 వార్డుల్లో బలమైన ప్రాతినిధ్యం సాధించిన కాషాయ దళం









**మొయినాబాద్: ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ నాలుగు వార్డులను సొంతం చేసుకుని గణనీయమైన విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 26 వార్డుల్లో జరిగిన పోటీలో పార్టీ అభ్యర్థులు కీలక స్థానాల్లో గెలుపొందడం గమనార్హం.4వ వార్డులో షాబాద్ కిషన్ విజయం సాధించగా, 11వ వార్డులో ముదిగొండ ప్రభాకర్ యాదవ్ ప్రజాభిమానం పొందారు. 19వ వార్డులో జగపతి యాదవ్ గెలుపొందగా, 26వ వార్డులో పడమటి మమత మోహన్ రెడ్డి విజయం సాధించారు.ఈ విజయాలతో మున్సిపాలిటీలో బీజేపీ తన స్థానం మరింత బలపరుచుకుంది. స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పారదర్శక పాలన లక్ష్యంగా ముందుకు సాగుతామని పార్టీ నాయకులు తెలిపారు. గెలిచిన కౌన్సిలర్లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.మొత్తంగా ఈ ఎన్నికల ఫలితాలు మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలకు కొత్త దిశను సూచిస్తున్నాయి.

## బోయిన్‌పల్లిలో శివరాత్రి సందడి

- ఆలయాలు విద్యుద్దీపాలతో ముస్తాబు
- భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు







**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్ పల్లి, కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని శివాలయాలు అందంగా ముస్తాబయ్యాయి.విద్యుద్దీపాల అలంకరణలతో ఆలయా లు దగదగ మెరిసిపోతుండగా, శనివారం తెల్లవారుజామున నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశముందని నిర్వాహకులు తెలిపారు.ఓల్డ్ బోయిన్ పల్లి వెస్లీ టీచర్స్ కాలనీ, భవాని నగర్, హాస్మత్ పెట్, చత్రి గడ్డ, ప్రాం తాల్లోని స్వయంభు శ్రీ ప్రసన్న బాలాంజనేయ స్వామి ఆలయం, శ్రీ దుర్గా భవా ని మాత ఆలయం, ఉమామహేశ్వర శివాలయం తదితర దేవాలయాల్లో ప్రత్యే క అలంకరణలు చేపట్టారు. శివునికి సామూహిక అభిషేకాలు, అర్చనలు నిర్వహించేందుకు అర్చకులు శేషగిరి చారి, హరిప్రసాద్, విరుపాక్ష ఆచార్యులు, ఓంకార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తిచేశారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణాల్లో క్యూలైన్ల కోసం బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీరు, ప్రసాదాల పంపిణీ వంటి సౌకర్యాలు కల్పించారు. ఉదయం నుంచే "శంభో శంకర హరహర మహాదేవ", "ఓం నమశివాయ" నినాదాలతో ఆలయాలు మార్మోగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఇండ్ల జాగా వచ్చేవరకు ఉద్యమం ఆగదు


- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**చేవెళ్ల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** పేదల జాగా కోసం పోరుకు సిద్ధం కావాలని పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ల పట్టణంలోని 75వ సర్వే నంబర్‌లో ఉన్న భూ పోరాట కేంద్రంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన మూడు సంవత్సరాల వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సభలో జంగయ్య మాట్లాడుతూ.. భూమి–భుక్తి–విముక్తి కోసం తెలంగాణలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటం చరిత్రను గుర్తుచేసుకుంటూ, నేటికీ పేదల కోసం ఎర్రజెండా పార్టీ పోరాడుతూనే ఉందన్నారు. పేదల జానెడు జాగా కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ఉద్యమిస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీలను ప్రశంసించడం ఆనందదాయకమని, కానీ అదే సమయంలో పేదల తరపున పోరాడుతున్న వారిపై పోలీసు కేసులు పెట్టడం, మహిళలపై దౌర్జన్యాలు చేయడం సరైంది కాదని ప్రశ్నించారు. చేవెళ్ల పట్టణంలో మూడు సంవత్సరాలుగా పేదలు ప్రభుత్వం భూమి సర్వే నెంబర్ 75లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, అక్కడ విద్యుత్–మంచినీటి సౌకర్యాలు లేకపోయినా వారు పోరాటం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వారిని పట్టించుకోకపోవడం బాధాకరమని విమర్శించారు. పేదలకు జాగా ఇచ్చేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యుడు భానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభు లింగం వడ్ల సత్యనారాయణ మండల కార్యదర్శి సత్తి రెడ్డి జిల్లా సమితి సభ్యులు మంజుల జే అంజయ్య సుధాకర్ గౌడ్ స్వామి బాబూరావు యాదగిరి నర్సింలు శ్రీను రవి లలిత పెంటయ్య వెంకటమ్మ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గత సర్పంచ్ ఏం అభివృద్ధి చేశారో చూపించాలి

- చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక మాపై తప్పుడు ప్రచారం
- మాపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్
- సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను



**మహేశ్వరం, ఫిబ్రవరి 14,(ప్రజా జ్యోతి):** గత సర్పంచ్ ఏం అభివృద్ధి చేశారో చూపించాలని సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను అన్నారు.మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలో గత కొన్ని రోజుల నుండి గ్రామం లో కొంత మంది వ్యక్తులు గ్రామ పాలకవర్గంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శ్రీనుఅన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతుంటే అడ్డు పడుతూ ,అలాగే మాకు సంబంధం లేని విషయాలలో కావాలని తప్పుడు ప్రచారం చేయడం న్యూస్ పేపర్ కి ఇవ్వడం,అలాగే నన్ను గానీ మా భర్త శీను ను గాని మా పాలకమండలినీ గాని బ్లాక్ మెయిల్ చేయడం, ఇలాంటి ఎన్నో మాపై తప్పుడు ప్రచారం చేయడం, వాళ్లకు మేము ఒక్కటే చెప్పాలి అనుకుంటున్న ముందు మాజీ సర్పంచ్ కాసుల సురేష్ మీరు గత ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా ఉండి సిరి గిరి పురం గ్రామానికి ఎం అభివృద్ధి పనులు చేశావో చెప్పాలన్నారు. మళ్లీ ఎలక్షన్లో మా పై సర్పంచ్ గా పోటీ చేసి ఒక వార్డ్ మెంబర్ గా కూడా గెలవలేదు అలాంటిది నువ్వు మేము సర్పంచ్ గా గెలిచిన తర్వాత మేము చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నావ్ కానీ ఇక నుండి ఆ బుద్ధి మానుకో ఎందుకంటే గతంలో నీకు ఒక మంచి పేరు ఉంది అలాగే మీరు మాజీ సర్పంచ్ ఉన్నారు. ఇప్పటికైనా మాపై పాలకవర్గం పై తప్పుడు ప్రచారాలు మానుకొని ఉండాలని హెచ్చరించారు.

## పుల్వామ అమర వీరులకు ఘన నివాళులు

- ఓల్డ్ బోయినిపల్లి లో క్యాండిల్ ర్యాలీ నిర్వహణ
- అమరుల చిత్రపటాల వద్ద నివాళులు అనిపిస్తున్న ఏనుగుల తిరుపతి





**బోయినిపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** 2019లో జరిగిన పుల్వామ ఉగ్రదాడిలో అమరులైన భారత సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ ఓల్డ్ బోయినిపల్లి ప్రాంతంలో ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఓల్డ్ బోయినిపల్లి లాస్ట్ బస్ స్టాప్ నుండి ఓల్డ్ బోయినిపల్లి చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, దీపాలు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడి అమరులైన సైనికుల సేవలను కొనియాడారు.వక్తలు మాట్లాడుతూ, దేశ సమగ్రత, భద్రత కాపాడటం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. దేశాన్ని ఉగ్రవాద ముప్పుల నుండి రక్షించేందుకు అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఓల్డ్ బోయినిపల్లి భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, హిందూ వాహిని, జాతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర వ్యహించారు. కార్య క్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, నల్లోళ్ల శేఖర్, భజరంగ్ దళ్ జిల్లా ప్రభారి నల్లోళ్ల మల్లికార్జున్ రాజన్న, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రభారి రాంకిషన్ జీ, రమేష్, హర్జీత్ సింగ్, ఆకాశ్, వరుణ్, సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శివ గంగ రాజరాజేశ్వరి బ్రహ్మోత్సవాలు

- భక్తులు కోరిన కోరికలు ఇచ్చే కొంగు బంగారం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయం
- అతి పురాతన చారిత్రాత్మక దేవాలయం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి దేవాలయం
- బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు
- శివగంగ ఆలయ పాలకవర్గం ఆలయ ఈవో మురళీకృష్ణ
- బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ముందస్తుగా పోలీసులు భారీ బందోబస్తు





**మహేశ్వరం, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** భక్తులు కోరిన కోరికలు ఇచ్చే కొంగు బంగారం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా మొదటి రోజు శనివారం నాడు ప్రారంభించారు.ఈ దేవాలయానికి నాలుగు శతాబ్దాల చరిత్ర ఉంది. 1673–1680 మధ్య కాలంలో గోల్కొండ నవాబు తానీషా కాలంలో సేనాధిపతులుగా పనిచేసిన అక్కన్న, మాదన్నలు ఈ ఆలయాన్ని కట్టించారని తెలుస్తుంది. అక్కన్న, మాదన్నలు హత్యకు గురవ్వడంతో ఈ ఆలయం ప్రభావం కొంచెం తగ్గడంతోపాటు 1687లో ఔరంగజేబు దండయాత్ర చేసి, రాతితో నిర్మించిన ఈ ఆలయాలను ధ్వంసం చేశాడు. అప్పటి నుంచీ 1979 వరకూ ఈ ఆలయం పూర్తిగా శిథిలావస్థలోనే ఉండిపోయింది. 1980లో ఆలయ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టి, కాశీ నుంచి తీసుకువచ్చిన శివలింగాన్ని ప్రధాన ఆలయంలో ప్రతిష్ఠించి ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు పూజలు నిర్వహిస్తారు.

**ఇతర ఆలయాలు...**గంగ మధ్యలో ఉన్న శివాలయం దాని చుట్టూ ఉప ఆలయాలుగా శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తేశ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్టకామేశ్వరుడు, శ్రీముకేశ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణికర్ణికేశ్వరుడు, శ్రీమహానందీశ్వరుడు, శ్రీఅమరావతీశ్వరుడు, శ్రీకాశీపతీశ్వరుడు, శ్రీమంగళ గౌరీశ్వరుడు ఆలయాలు పద రేకుల్లా ఉంటాయి.భక్తులు కోనేరును దాటి స్వామివారి దర్శనం చేసుకోవడం ఈ క్షేత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ఇక్కడ పరమశివుడు రాజరాజేశ్వరుడిగా,అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా భక్తుల పూజలందుకుంటున్నారు.పూర్వంలో మాంకాల్ మహేశ్వరం పేరుతో ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతంలో మహా వీరుడు ఛత్రపతి శివాజీ కూడా విడిది చేసినట్లు చరిత్ర చెబుతోంది.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతూ వేలాది మంది భక్తులను ఆకర్షిస్తున్నాయి. హైదరాబాద్ నగరానికి సుమారు 32 కిలోమీటర్ల దూరంలో మహేశ్వరం గ్రామంలో ఉన్న ఈ క్షేత్రాన్ని స్థానికులు "దక్షిణ కాశీ"గా భావిస్తూ అత్యంత పవిత్రమైన క్షేత్రంగా భావిస్తున్నారు. ఇక్కడ ముఖ్యంగా భక్తులు ఎలాంటి కోరికలు కోరిన తీరుస్తారని నమ్మకం అందుకే కోరి నా కోరికల తీర్చే కొంగు బంగారం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయంగా పేరుగాంచింది. ప్రతి శ్రీ శివగంగ రాజరాజేశ్వరి బ్రహ్మోత్సవాలకు భక్తులు లక్షల సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు.

# మర్పల్లి లో పండ్ల దుకాణాలతో సందడే సందడి

- హిందూ సంప్రదాయ పవిత్ర పండుగ
- మహా శివరాత్రి రోజున ఉపవాసం సందర్భంగా
- పండ్ల ధరలకు రెక్కలు
- విచ్చల విడిగా పెరిగిన దుకాణాలు



**మర్పల్లి ఫిబ్రవరి:14 (ప్రజా జ్యోతి)** మర్పల్లి మండల కేంద్రంలో ఎటు చూసినా దుకాణాలు మహా శివరాత్రి పండుగ సందర్భంగా పదుల పైననే దుకాణాలు రోడ్డు ప్రక్కన తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు పండుగ సందర్భంగా పండ్లకు డిమాండ్ ఉండడంతో పండ్ల రేట్లకు రెక్కలు వచ్చాయి అనే చెప్పాలి.హరి హర శంకర ఫ్రూట్ షాప్ యజమాని విజేందర్ రెడ్డి దాదాపుగా నాలుగు సంవత్సరాల నుండి ప్రతి మహాశివ రాత్రి పండగకి పండ్ల దుకాణం ఏర్పాటు చేస్తున్నాను తన దగ్గర దాదాపు పన్నెండు రకాలు పండ్లు అందుబాటులో ఉంటాయని ఓ ప్రకటనలో చెప్పుకొచ్చారు.

# సైబరాబాద్ పోలీసులకు ప్రేమతో కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు






**బాలానగర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** ఒక సంఘటలో అకారణంగా దౌర్జన్యం చేసిన వ్యక్తుల గురించి ఫిర్యాదు చెయ్యడంతో తక్షణమే స్పందించి దాడి చేసిన వ్యక్తులను పట్టుకుని త్వరిత గతిన న్యాయం చేసిన సైబరాబాద్ పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. మరో సంఘటనలో దొంగతనం జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే దొంగలను పట్టుకుని దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్న సంఘటనలో కూడా సైబరాబాద్ పోలీసులను బాధితులు అభినందించారు. ఈ రెండు సంఘటనలో బాధితులు శనివారం దినం వాలెంటైన్స్ ప్రేమికుల దినోత్సవం సందర్భంగా బాలానగర్ పోలీసు స్టేషన్ కు వెళ్ళి ఘటన జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే స్పందించి న్యాయం చేసిన సైబరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బాలానగర్ సిఐ నరసింహా రాజును కలిసి చెప్పారు. సామాన్య ప్రజల పట్ల వారు పడుతున్న బాధలకు తక్షణమే స్పందించి న్యాయం చెయ్యడాన్ని గుర్తించి పోలీసులను అభినందిస్తూ ప్రేమించడం కూడా ఒక చక్కటి మంచి పనిగా అభివర్ణించారు. కేవలం ప్రేమికులే కాదు ప్రేమికుల దినోత్సవం జరుపుకునేది, ఒక తల్లీ బిడ్డను ప్రేమించవచ్చు, తండ్రి కొడుకును ప్రేమించవచ్చు, అలాగే మా బాధలను పట్టించుకుని, సమస్యను దూరం చేసిన పోలీసులను ఎందుకు ప్రేమించవద్దు, అందుకే ఈ ప్రేమికుల దినోత్సవం రోజున సైబరాబాద్ పోలీసులను కలిసి ప్రేమను తెలియజేస్తూ బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రాణాలు అర్పించిన వీర సైనికుల త్యాగాలు చిరస్మరణీయం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** నాగోల్ బీజేవైఎం ఆధ్వర్యంలో దేశ పరిరక్షణ కోసం విధి నిర్వహణలో భాగంగా పుల్వామా దాడిలో అమరులైన భారత జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి వీరమరణం దేశ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ గారు, నాగోల్ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధల ఐలయ్య , నూకల పద్మా రెడ్డి దప్పు రాజు లయశెట్టి చంద్రశేఖర్ గుప్త రాఘవ చారి , మైనం రాజేష్ మునేందర్ నాగోల్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు వినోద్ యాదవ్ రాము , నరేష్ యాదవ్ సంతోష్, గోపాల్ శర్మ , శివ ముదిరాజ్ , శివ సాయి కిరణ్ , రమణ్ ప్రీతం , అనిల్ , సన్నీ గిరి . ప్రదీప్. తదితర యువకులు పెద్ద సంఖ్యలో హాజరై అమర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దేశభక్తి నినాదాలతో వాతావరణం మార్మోగింది. అమరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి త్యాగ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశ భద్రత కోసం కృషి చేస్తున్న సైనికులకు సంఘీభావం తెలిపారు.

# బిఆర్ఎస్ నూతన కౌన్సిలర్ కు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



**కొడంగల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి:** కొడంగల్ మున్సిపల్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ,, రెండవ వార్డ్ నుంచి కౌన్సిలర్ గా గెలిచిన,, ఆర్ వాణిశ్రీ మధు సుధన్ యాదవ్ ని తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు( కేటీర్ ) హైదరాబాద్ లోని వారి నివాసానికి పిలిపించుకొని అభినందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమం లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి , ఇంచార్జ్ గట్టు రామచంద్ర రావు ,, ఆర్ రాహుల్ యాదవ్,, ఆర్ శ్రీమాన్ రావు యాదవ్, కొడంగల్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి ,, బొంరాస్ పేట్ మండల్ అధ్యక్షులు కోట్ల యాదగిరి ,, దౌల్తాబాద్ మాజీ జడ్పీటీసీ మైపాల్ ముదిరాజ్ , దౌల్తాబాద్ మాజీ వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి , కొడంగల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన భీములు ,,రాఘవేందర్ రెడ్డి , ఎం శేఖర్,, హోటల్ చిన్నయ్య,, హన్మంత్ హస్నాబాద్,,శివరాజ్ హస్నాబాద్,కిషన్ నాయక్, రాజశేఖర్, రమేష్ నాయక్, ఆవుసుల పరమేష్ శేఖర్,,మాఫీ వెంకటయ్య,, బాల్ రెడ్డి, వేణు,బండి గోపాల్, రాకేష్, చిన్న,రెండవ వార్డ్ కార్యకర్తలు యువకులు పెద్దలుపాల్గొన్నారు.

# చైర్మన్ అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపిన శ్రీరామ్ రెడ్డి, సంఘం వీరేష్ గుప్తా



**కొడంగల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీలో మున్సిపాలిటీ ఎన్నికల్లో కొడంగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నందారం ప్రశాంత్ గుప్తా తో పాటు కౌన్సిల్ సభ్యులందరికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీరామ్ రెడ్డి , కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సంఘం వీరేష్ గుప్తాలు శుభాకాంక్షలు తెలిపారు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నందారం ప్రశాంత్ గుప్తా కు శాలువా పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.

## బీటీ రోడ్డు వేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ధర్మాపూర్ గ్రామస్తులు



**కోడంగల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** కోడంగల్ మండలము ధర్మాపూర్ గ్రామానికి బీటీ రోడ్డు వేయడంతో ధర్మాపూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు . ధర్మాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు రాములు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల నిజం అయ్యిందని తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎన్ మూల తిరుపతిరెడ్డి సహకారంతో తమ గ్రామానికి బీటీ రోడ్డు వేయడం జరిగిందని రోడ్డు వేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు అంగడి రైచూర్ సర్పంచ్ నాగప్ప తో పాటు ధర్మాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రలో ఎంపీపీఎస్ కొర్విచెడ్ విద్యార్థులు








**బషీరాబాద్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం ఎంపీపీఎస్ కొర్విచేడ్ పాఠశాల నుండి శనివారం విద్యార్థులు ఉపాధ్యాయ బృందం విజ్ఞాన విహారయాత్రలో భాగంగా హైదరాబాదులోని గోల్కొండ, నెహ్రూ జూలాజికల్ పార్క్ జంతు ప్రదర్శనశాల, సాలార్జంగ్ మ్యూజియం,చార్మినార్, అంబేద్కర్ స్టాచు, సచివాలయం చూడడం జరిగింది. ఇందులో విద్యార్థులు జంతు ప్రదర్శనశాలలో వివిధ రకాల జంతువులను చూసి ఎంతో మానసిక ఆనందాన్ని పొందారు అలాగే గోల్కొండ ప్రాంతాన్ని చార్మినార్ని పాఠ్యాంశాలలో ఉన్నది స్వయంగా చూడడం ద్వారా ఎంతో అనుభూతిని పొందడం జరిగింది ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా జీవితంలో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి తెలపడం జరిగింది. ఈ విజ్ఞాన విహారయాత్రలో ఉపాధ్యాయులు జగదీష్ అనిల్ అంగన్వాడీ వర్కర్స్, స్కావెంజర్స్ పాల్గొనడం జరిగింది.

# భూకైలాస్ జ్యోతిర్లింగాల దేవస్థానం జాతర ఉత్సవాలు

- **కొలువు తీరిన దేవతా మూర్తులు**
- **భక్తులకు ఇబ్బంది కలగ కుండా భారీ ఏర్పాట్లు**
- **మహా శివుడి దర్శనం కోసం తరలిన రానున్న వేలాదిగా భక్తులు**
- **అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం**
- **వ్యవస్థాపకుడు వాసు పవార్ నాయక్**



**తాండూరు ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** మహా శివరాత్రి ని పురస్కరించి నిర్వహించే భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు అయింది. మహా శివున్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్త య్యాయని చెప్పారు. తాండూరు మండలం అంతా రం తాండ లో ఉన్న ఈ ప్రసిద్ధ ఆలయంలో ప్రతిఏటా మహాశివరాత్రిని పురస్క రించుకొని బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. నాలుగు రోజుల పాటు సాగె ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ప్రతిఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు వేలాది గా భక్తులు తరలివస్తారు. ఈసారి నిర్వహించే బ్రహ్మోత్స వాలకు ఆలయ వ్యవస్థా పకులు, భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ వాసుప వార్ నాయక్ భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ నెల 14న స్వస్తి పుణ్యాహ వాచనం, అంగురా ర్పణ, మండపారాదన, యాగశాల ప్రవేశం, లక్ష్మీ గణపతి హోమం, 15న మహా శివారాత్రి రోజున బ్రహ్మ ముహూర్తములో జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం. కుంకుమార్చన, రుద్ర హోమం, అమ్మవారికి నైవేద్యం ప్రత్యేక పూజలు ఉంటాయి.ఈ ఆలయంలో ప్రత్యేకంగా శనీశ్వర స్వామి దర్శనమిస్తారు. భూకైలాస్ ఆలయం వద్ద 65 అడుగుల మహా శివుని విగ్రహం అందరినీ ఆకర్షిస్తుంది. సాయంత్రం భోనాలు,భజన, నాటక ప్రదర్శనల కార్యక్రమాలు నిర్వహిస్తారు. 16న శివ పార్వతుల పల్లకిసేవ, కళ్యాణ మహోత్సవం, జయాధి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్స వాలు 17న ముగుస్తాయని వాసు నాయక్ పవార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత శంకర్ నాయక్ పవార్ లు తెలిపారు.ఇక్కడ ఉన్న భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయం భూలోక కైలాసంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలో 65 అడుగులు శివుని విగ్రహంతో పాటు 40 అడుగుల ఆంజనేయస్వామి, కాలభైరవుడు, వీరభద్రుడు, నందీశ్వరుడు, ఈశ్వరుడు, సిద్ధి వినాయక, వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారు. జననం నుంచి మరణం వరకు శివరుద్రుడి రూపంలో అద్భుతంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. భూకైలాస్లో మరో విశిష్టత ఉంది. మండే అగ్ని గుండాన్ని కూడ ఏర్పాటు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నీటిలో నడిచే సొరంగా మార్గాన 12 శివలింగాలను దర్శించుకుంటూ మహాశివుని దర్శనం కల్పించే ఏర్పాటు చేశారు. విగ్రహాలను ఏర్పాటు చేయడం విశిష్టత ఏర్పడింది. శ్రీమహావిష్ణువు, దత్తాత్రేయస్వామి, సుబ్రమణ్యేశ్వర స్వామి, బ్రహ్మ, సరస్వతి, శ్రీరాముడు, సీత, లక్ష్మణుల విగ్రహాలతో పాటు అర్ధనారీశ్వరుడు, గంగా భగీరథుడు, 9 శక్తి పీఠాలు, ఆత్మలింగం, శనిదేవుడు, నవదుర్గామాతలు, నవగ్రహాల విగ్రహాలే కాకుండా 50పైగా దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించారు. పచ్చని ప్రకృతి రమణీయతల మధ్య భక్తులకు దేవతామూర్తులను భక్తులు దర్శించుకోవచ్చు. భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగా దేవాలయంలో భారతదేశంలో ఉన్న 12 జ్యోతిర్లింగాల మహాదర్శనం ఇవ్వడంతో అనేక మంది భక్తులు తరలివస్తారు. ఇక్కడ వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదం అందజేస్తారు.

## శివరాత్రి ఎఫెక్ట్ ..
# ఆకాశనంటుతున్న పండ్ల, పూల ధరలు

- **కిలో పుచ్చకాయ రూ.30–40, ద్రాక్ష రూ.125, వేయి రూపాయలు పెట్టినా సంచి నిండని పరిస్థితి**



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 14. (ప్రజా జ్యోతి):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నగరంలో పండ్లతో పాటు పూలమాలల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. శివరాత్రి రోజున ఉపవాస దీక్షలు పాటించే భక్తులు సాయంత్రం వేళ పండ్లతోనే దీక్ష విరమించడం ఆనవాయితీ. దీంతో మార్కెట్లకు భక్తులు పోటెత్తడంతో వ్యాపారులు ధరలను అమాంతం పెంచేశారు. దిగుబడి తగ్గడం, పుచ్చకాయలు పూర్తిగా పండకపోవడం వంటి కారణాలతో కూడా రేట్లు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. పండుగ పూట ఎప్పుడో గాని పండ్లు కొనని నిరుపేదలు సైతం కొనుగోలు చేయాల్సి రావడంతో, ధరలు చూసి నగరవాసులు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సుమారు వేయి రూపాయలు పెట్టినా సంచి నిండని పరిస్థితి నెలకొంది.

**ప్రధాన మార్కెట్లలో ధరలు ఇలా**

బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ చౌరస్తా, సికింద్రాబాద్ మోండా మార్కెట్, బాలానగర్ రోడ్, కంసారి బజార్, ఓల్డ్ బోయిన్ పల్లి చౌరస్తా, దుబాయ్ గేట్, తాడ్ బంద్, బాలం రాయి చౌరస్తా, ప్యాట్నీ మెట్రో స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పండ్ల ధరలు భారీగా పెరిగాయి.

కిలో పుచ్చకాయ – రూ.30–40
బ్లాక్ ద్రాక్ష – కిలో రూ.125
ఆరెంజ్ – రూ.100కు 4
యాపిల్ – రూ.100కు 4
సపోట – కిలో రూ.80
తర్బుజా – కిలో రూ.100–150
కర్జూరం (250 గ్రాములు) – రూ.80

తోపుడు బండ్లు, ఫుట్ పాత్ లు, దుకాణాల వద్ద పండ్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గత వారం రోజుల కంటే ధరలు గణనీయంగా పెరిగినట్లు వ్యాపారులు, కొనుగోలుదారులు చెబుతున్నారు.



**దిగుబడి తగ్గింది – వ్యాపారి మల్లేష్,**

మహబూబ్ నగర్ ఈసారి మార్కెట్ కు పుచ్చకాయలు తక్కువగా వచ్చాయని, వచ్చినవి పూర్తిగా పండకపోయినా డిమాండ్ ఎక్కువగా ఉండటంతో రేట్లు పెరిగాయని మహబూబ్ నగర్ కు చెందిన పండ్ల వ్యాపారి మల్లేష్ తెలిపారు. ఆదివారం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

**తక్కువ ధరలకు మోసపోవద్దు – నందిత, ఎస్.ఐ**

మహాశివరాత్రి సందర్భంగా పండ్ల రేట్లు పెరగడం సహజమేనని, అయితే రోడ్లపై తక్కువ ధరలకు విక్రయిస్తున్న నాసిరకం పండ్లను కొనుగోలు చేయవద్దని ఎస్ ఐ నందిత హెచ్చరించారు. బయటకు బాగానే కనిపించినా లోపల రంగు మార్చే రసాయనాలతో ఉన్న పండ్లు మార్కెట్లో ఉన్నాయని, అవి ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. నాణ్యమైన పండ్లను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. పండుగ వేళ చేసేది లేక స్తోమత మేరకు కొనుగోలు చేసి భక్తులు ఇంటి బాట పట్టుతున్నారు. మరోవైపు శివుడి అభిషేకం అనంతరం పూలమాలలు సమర్పించే ఆనవాయితీ కారణంగా పూలమాలల ధరలు కూడా భారీగా పెరిగాయి.

